# సర్కసు రొమాన్సు

బెస్టువే సర్కసువారు భత్యాలుగిట్టక కాబో లు స్టూడెంట్లకు కన్సెషన్ అన్నారు. సరేలెం డనకే అనుకుని వెంకటేశ్వర్రావు నేనూ వెళ్ళేం. లోపలికి తొంగిచూసి మరీకొన్నాం టిక్కెట్లు- గ్యాలరీలో సివిలిజేషనుకు మోడల్సులా వున్నా రిద్దరమ్మాయిలు మాపక్కనే స్త్రీలప్రత్యేకస్థ లాలలో. అందులోనివో అప్పుడేట అమ్మాయిని తీక్షణంగా గమనించాం. మొదట్లో పూర్వపరిచ యురాలు డబ్లేస్నా (యిది నాసాంకేతికం) అను కున్నా- వాడులాటి విమర్శకు క్రిటిక్సు ఫ్లట్రింగు లోకి దిగింది. మోడరన్ స్టూడెంట్లకు కొంకేటీ? నేర్పాలా! పదేళ్ళకే బాడీలు బిగించేవారు 16 వచ్చాయంటే ఎక్సెస్ట్రెగా- అదిగాక కోఎడ్యు కేషనయితే ఫస్టుక్లాసు. వారే తెల్లగా డాబుగా వున్నారు కాబట్టి ఆ తెల్లది నీకు. అనల్లని క్రిష్టి యన్ది నాకంతూ అన్నాడు రావు. చూపులుమె రియగానే వాచికములేని వార్తలు రాకపోకడ లు జరిగాయి. ఎస్కార్టుగా వెళ్లినట్లు వెంటబడి ఫలానావని తెలుసుకున్నాం. అక్కడ్నుంచి రెహ్వాన్నపుండిగ దాని రెగ్యులర్ సర్వే మొదలు. మీడియోలకు ట్విస్టర్ రంగా క్లాసుమేటే- యిక నేం రైటంటే రైటనుకున్నాం.

బేబీభావ ప్రదర్శనాన్ని చూసి నిజమే అను కున్నాను. సమయానికి స్కూలు యెగవేసి శ్యా ము గ్రామఫోను షాపులో కనిపెట్టుకుండేవాడిని బేబీబండికోరకు.

యిద్దరం యింతోలలో వడ్డా ముఖాముఖి నెప్పుడూ మాట్లాడుకోలేదు. పాఠకులేం యిత రవార్తలంచక్కల్లేదు. నిజానికి చెబుతున్నాగా. కాని మీరు నాలాగిలా బోల్తాలు కొట్టక సన్మా ర్గులై సంచరిస్తు యిలాంటి విషయాలకి తావీయ వద్దని కోరుతున్నా. రంగారావు సరోజిని ఫ్రెండై నా బుక్కిచ్చిందిరా అన్నాడు. పొంగిపోయాను ఆనందానికంతులేదు. వెంకటేశ్వర్రావు గరల్ స్కూలులో అమ్మించమని స్పెసిమన్‌గా వో S. S. L. C నోట్సు- నేను లవ్ కోటేషన్సు తో 'నీలాపనిందలు' యిచ్చాను. నీలాపనింద కే తెచ్చింది. అమ్మాయి స్నానం చేస్తుండంటే తిరి గివచ్చేయాలా- పెధవ నీలాపనిందలు కూతురు కంటె యెడాకు లెక్కువ చదివిన తల్లి చేతి కిచ్చొ చ్చాడు.

అదేం పాపమనోకాని కొందరుకుర్రాళ్లు వా ళ్ళమీద టార్చివేశారని, రాళ్లువిసిరేరని అల్లరి పెట్టేరని ఆముసిల్ది వాళ్ళతో నన్నురంగా రావు నుకలిపి తగుచర్య తీసుకోమని చేటభారతమంటి రిపోర్టిచ్చింది ప్రిన్సిపలుకు. ఆఅమ్మాయికి నేను కాకింకా అర్గురు ఫిరిలవ్వర్సున్నారట. ఆవిషయా లు తలచుకుంటే నెల్సన్సు లిగసి లోని లేడీ హ్యామిల్టన్ జ్ఞాపక మొస్తుంది. ప్రిన్సిపలు పోలీసుకేసు పెట్టుతానన్నాడు. బర్లోంచిపొగనం పుతా నన్నాడు- మీయిష్టమన్నాను. హెడ్మాస్ట రు అబ్బెక బుచ్చికలాడి మీకేం భయంలేదు నిజం చెప్పండని నావద్ద రంగారావువద్ద ఎక్స్ప్ల నేషన్ పుచ్చుకున్నాడు. మంచివాడు మనకేం ఫర్వాలేదని పూరుకున్నాం. ఆతరిమ్మా లవ్వర్సు కు మాగతే పట్టిందట. స్కెలక్షన్లు వారంరోజులు న్నాయి. చాల జాగ్రత్తగ చదువుతున్నాం. హె డ్మాస్టరు నాగార్జయన్ని పిలిపించి యిదిగో మీ వాడినంగ తిలాపుంది. అని వోబండిలువిప్పి చూ పించి యికవీల్లేదు. పెద్దవాళ్ళు కాబట్టి నేచేసేసహా యమింతే అంటూ వంచాంగం టార్నిఫకు సర్టిఫికట్టు) చేతికిచ్చి పంపేడు. అంతకుముందు

నేను నిజంచెప్పేశాను. ఆమె మమ్మల్నాహ్వానించింది. ఓయువతి షోగ్గా పిలుస్తుంటే నవయవ్వనంలోవున్నా మగవీనుగు యెవడైనా వద్దంటాడా? యీబెండకాయ బ్రాహ్మడు ఆమెవోసమాజపువారట. అవును నీవుచెప్పినట్లామె అటువంటిదేకాని యీమిగత రిపోర్టులు విషయం అన్నాడు. మీచిత్తం కాపాడాలన్నాను. ఆవేళకునరేఅన్నాడు. గార్డియను తెచ్చిన S.S.L.C బుక్కుపట్టుకుని యేమిటండీ యిదన్నా. యింకా నయం నీవుకాబట్టి యీమాత్రం సహాయంచేసేనన్నాడు. ఆఘట్టంలో మీరేవున్నట్లుగా భావించిఆలోచించండి యేలావుంటుందోనామనస్సుపరీతులా రెండురోజులున్నాయి. పోనీ ఆబేబీనా కలియలేకు-ఏదిలేకపోయినా అవమానంవచ్చింది ఆనాడు తోటివారంతా అల్లల్లాడి పోయారట. నిజానికి న్యాయంలేదీరోజుల్లో. అయినా యీయనకు నాపైనింత కోపమెందుకూ? మరోసారి చెబ్తా- నాడు ఆస్థలం యెవరిరక్తమో చవిచూడాల్సిందేకాని వెంకటేశ్వరాత్రిపు కదలనిచ్చేవాడు కాదు. గార్డియనువచ్చి బిగించి యింటికి లాక్కెళ్లిడు. మర్నాడే అపూరునించి రైలెక్కించేశాడు నన్ను. సరే అనుకున్నాను. అవుండిపోవడం అలా కాన్నాళ్లుండిపోయా గోదావరిజిల్లాలో.

వాళ్ళ పక్షపాతం చూడండీ కారకుడు రంగారావుకు వారంరోజులు సస్పెన్షను. నాకు టీ సి. మూలం బేబీ బాగానే వుంది. ఏమిన్యాయం. అందుకనే బ్రాహ్మణులగ తిలావుంటుంది. ఆకు దితప్పుజేసిన ఫర్వాలేదు. ఫలితం మగవాడనుభవించాలి. నిజం. ఆడాళ్ళ డిమాండుపట్టి కాబోలు (కొందరు).

మళ్ళీవద్దాను. ఆరో మాంటిక్ గగల్ గుట్టు గోడలమీద కెక్కుటయేగాక ఆమెను చూచినప్పుడల్లా వెర్రెక్కించేవారు. నాకప్పుడంత పుకుబోత్తనం- కోపంవున్నా జాలికల్గేది. పాపం ఒక్కాడ దాన్నింతమంది లోయిలా అవమానిస్తున్నారు గదాఅని.

యివన్నీ నేటివిద్యాఫలితాలా? మహాత్ముడందుకే కాబోలు స్లేవ్ ఫ్యాక్టరీస్ అన్నాడు. ఎవరైనా యిలా రెండుమూడు ధక్కాలుతింటేనే గాని ప్రపంచాన్ని బాగా తెలుసుకోలేరు. గోదావరిపుష్కరాల పుణ్యమాంటూ నడవడిక మారిపోయింది. నూత్న తేజ మావరించుకొని నవజీవనమారంభించుకుంది.

యింతకూ నేచెప్పేదేంటంటే నాసోదరులనిలా చెడుమార్గాలు తొక్కి పాడైపోవద్దని విద్యార్థులమని విర్రవీగి ఆస్తులు గంగలోకల్పి శరీరాన్ని హాస్పటలు కీయవద్దని.

N B :— యిది వారిని నిందించుటకుగాను వ్రాయలేదు. నేటివిద్యార్థుల విషయము తెలియజేయుటకై వ్రాయబడినది.

—శ్రీ. గజపతిరాయవర్మ.

---

# ప్రణయస్వరూపాలు

మహారణ్య మధ్యం. నిశీథం ఒక పాంథుడు, ఒకజడదారి కలసి మందగమనంతో వెగుతోంటారు.

పాంథుడు:—మహాత్మా, త్రోవతప్పి, అనంతమైన యీభీకరారణ్యంలో ఈరీతి పరిభ్రమిస్తున్నాను. దయామయులైన తమరు నాకుమార్గ